# క్షంతవ్యం!

ఐ.వి.ఎస్. అచ్యుతవల్లి

"రాజేశ్వరి వెళ్ళిపోయిందిట."

రామం వస్తూనే, అదే ముఖ్యవార్త అయినట్లు చెప్పటంతో జయపాలు ఉలిక్కిపడ్డాడు. ఆరోజు రాత్రి రామం సెకండ్ షో ఆట సినిమాకి వెళ్ళాడు. వచ్చేసరికి, రాత్రి రెండు గంటలలో రెండున్నర గంటలు అయి వుంటుంది. అర్ధరాత్రిళ్ళు తిరగటం జయపాలుకి నచ్చదు. అందుచేత అతని డిస్టర్బ్ చేయటం ఇష్టం వుండదు. రామం ఎప్పుడు సినిమాలకి వెళ్ళినా, రాత్రిళ్ళు రూముకు రాడు. ఇవ్వాళ ప్రొద్దుటే వస్తూనే ఈ వార్త 'జయపాలు'కి చెప్పి తన నెత్తిమీద వున్న పెద్ద బరువునేదో వదుల్చుకున్నట్లు, తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాడు 'జయపాలు' ఏమీ అనలేదు. రామం కాస్సేపు జయపాలు వైపు మౌనంగా చూశాడు. తను ఇల్లా చెప్పగానే,

"ఎప్పుడు వెళ్ళింది? ఎల్లా వెళ్ళింది? ఎవరితో వెళ్ళింది? ఏమా కథ?" అని కుతూహలంగా అడుగుతాడు జయపాలు అని అనుకున్నాడు. కాని, జయపాలు ముఖం దెబ్బతిన్న పావురంలా అయిపోవటంతో రామం ఆశ్చర్యపోయాడు! జయపాలు, రామం మేడమీద ఒక గది తీసుకుని వుంటున్నారు. ఇద్దరు ఏవేవో ఉద్యోగాలు చేస్తున్నారు. స్టూడెంట్లు మటుకు కాదు. స్టూడెంటు కాకపోయినా రామం మటుకు ఆ దశని పట్టుకు వేళ్ళాడుతూనే వున్నాడు. జయపాలు మటుకు తన మానాన తను కాలం గడిపే బుద్ధిమంతుల్లే పైకి కన్పిస్తాడు. రామం టూత్ బ్రష్, పేస్టూ పట్టుకుని క్రిందికి వెళ్ళిపోయేడు క్రింద నూయి వుంది. అక్కడే ముఖం కడుక్కొని, నాలుగు చేదలు నీళ్ళు తోడుకుని, స్నానం అయిందనిపించుకుని వస్తాడు. క్రింద ఇంటివారు వుంటున్నారు. మేడమీద ఒక్కటే గది వుంది. చుట్టూ డాబా! ఒక్క గదిలోనూ ఇద్దరు మిత్రులూ సర్దుకుని వుంటున్నారు జయపాలు టేబులు వద్దకి కుర్చీ లాక్కుని, షేవింగ్‌కి కూర్చున్నాడు. అద్దంలో తన ముఖం కన్పించగానే, ఒక్కసారి బెదిరిపోయేడు జయపాలు! పది లంఖణాలు చేసినవాడిలా వుంది పీక్కుపోయి ఆ ముఖం! క్రిందనించి నూతి దగ్గర చన్నీళ్ళ స్నానం చేస్తూ, రామం చేస్తున్న ఈలపాటలు విన్పిస్తున్నాయి జయపాలుకి. ఒక్కసారి కిటికీ వద్దకి వెళ్ళి క్రిందకి చూశాడు. రామం చారల డ్రాయరుతో నీళ్ళు తోడుకుని, నెత్తిమీద పోసుకుంటూ ఈలపాట పాడుతున్నాడు.

"అదృష్టవంతుడు." అనుకున్నాడు జయపాలు. జీవితం లేజీడైజీగా గడపగల్గటం ఒక వరం. నిజానికి గాఢంగా నిట్టూర్చాడు జయపాలు. ఇంతలో వీరప్పవచ్చేడు. వాడి ఖాళీగా వున్న వాడు గదూడ్చి కాఫీ ఫ్లాస్క్ కడిగి నింపుతున్నాడు. జయపాలు వాడికి ఒక రూపాయి ఇచ్చేడు. జయపాలు మళ్ళీవచ్చి టేబిలువద్ద కూర్చున్నాడు. రామం ఏదో హిందీ పాట, హమ్ చేస్తూ బాత్‌రూం చెప్పులు టపటప మంటూంటే పైకివచ్చేడు. వీరప్ప కాఫీ ఫలహారం పట్టుకొచ్చేడు. ఫలహారం పేకెట్ చూసి,

"నీకు కాంపువుందా!" అన్నాడు రామం. కాంపువుంటే, ఫలహారం చేస్తాడు జయపాలు.

"ఊఁ" అన్నాడు జయపాలు. క్రిందికి స్నానం చేయటానికి దిగుతోంటే, రామం నవ్వుకొని, "పూర్ ఫెలో!" అనుకున్నాడు.

* * *

వాళ్ళు ఆ వూరువచ్చి రెండేళ్ళుఅయింది. ఇద్దరివీ, చెరొక డిపార్టుమెంటులో ఉద్యోగాలు అయినా, ఇద్దరూ, ఒక డిపార్టుమెంటులో పనిచేస్తున్న వాళ్ళల్లే కలిసి, మెలసి వుండేవారు. రామానికి సినిమాలంటే తగని పిచ్చి! వచ్చిన సినిమాకల్లా వెళ్ళిపోయేవాడు! జయపాలుకి అంత ఇష్టం ఉండేది కాదు. రూంలో ఏదో పుస్తకం పుచ్చుకొని కూర్చునేవాడు. లేకపోతే, చల్లగాలికి కాస్సేపు నడిచి వచ్చేవాడు. వచ్చినప్పట్నించీ ఆ మేడమీద గదిలోనే ఉండేవాడు. రామం ఆ ఊరు రాగానే ఎక్కడా గదులు దొరకలేదు. హోటల్లో వుంటూంటే రోజుకి అయిదు రూపాయలు ఇవ్వాల్సి వచ్చేది. ఒక రోజు యథాలాపంగా జయపాలుతో అన్నాడు రామం: "ఎక్కడా గదులు ఖాళీలు లేవండీ!" అని.

"మీకభ్యంతరం లేకపోతే నాతోపాటు

ఉండొచ్చును" అన్నాడు జయపాలు. ఆ రోజే పెట్టీ, బెడ్డింగూ తెచ్చుకుని జయపాలు రూంలో చేరిపోయేడు రామం. జయపాలు నాలుగేసి రోజులు కాంపులకి వెళ్ళిపోయేవాడు. అంచేత రామం ఉన్నా, అంత ఇబ్బందిగా తోచేదికాదు. రామం వచ్చిన మర్నాడే, నూతి దగ్గర నీళ్ళు తోడుకుంటున్న రాజేశ్వరిని చూశాడు.

"వెరీ బ్యూటీఫుల్ లాస్! ఎవరా చిన్నది? ఏమా కథ!" అన్నాడు హుషారుగా. జయపాలు క్రిందికి చూశాడు. పైకి పెద్ద పెద్ద కళ్ళను చక్రాల్లా విప్పుకుని చూస్తూన్న రాజేశ్వరి కన్పించింది. నిజంగా రాజేశ్వరి ఆ ఉషోదయంలో చాలా చక్కగా ఉంది. వంకెలు వంకెలుగా ఉన్న బారు జుత్తునీ మెడమీదకు జారుముడి వేసుకుంది. ముఖంనిండా పసుపు రాసుకుని, కళ్ళనిండుగా కాటుక పెట్టుకుని, నుదుట పెద్ద కుంకుమ బొట్టు పెట్టుకుంది. ఆ కుంకుమ రేఖ ఉదయిస్తూన్న సూర్యుడిలా ఆమె ఫాల భాగాన ఉజ్వలంగా ప్రకాశిస్తోంది. జయపాలుని చూసి గభాల్న ముఖం క్రిందికి దించుకుంది. గబగబా, నాలుగు చేదలు చేదుకుని, బిందె నింపుకుని లోపలికి వెళ్ళిపోయింది.

"బహుశా, ఇంటివారి తాలూకే అయి ఉంటుంది!" అన్నాడు జయపాలు పెద్ద బాదం చెట్టుమీద చేరి ఒకటే గోలగా అరుస్తూన్న కాకుల్ని చూస్తూ. ఆ మరుసటిరోజు ఇంకో వార్త పట్టుకొచ్చేడు రామం. "మై గాడ్! ఏం లోకమయ్యా నాయనా!" అన్నాడు.

"ఏమిటి?" అన్నాడు జయపాలు.

"ఆ వయసులో నున్న చిన్నది, మన ఇంటావిడేట!" పళ్ళికిలించేడు రామం.

"అంటే?" అర్థంకానట్లు చూశాడు జయపాలు.

"ఎక్కడివాడవయ్యా నువ్వు! మన ఇంటి యజమాని, ముద్దుల భార్యట! ముచ్చటగా మూడోపెళ్ళి చేసుకున్నాట్ట. ఈ శంకరంగారు! అయినా, ఆయనకిముచ్చటగా ఉన్నా ఈ పిల్లది, ఎల్లా ఉంటోందంటావు పాపం!" అన్నాడు జాలిగా.

జయపాలు ఏం అనలేదు. రామంకేసి దీర్ఘంగా చూశాడు.

"నువ్వు రెండు నెలలబట్టీ ఇక్కడ ఉంటున్నావు కదా! రాజేశ్వరి, ఎల్లాంటిది అంటావు? నువ్వేమన్నా, ట్రయల్ వేశావా ఎప్పుడన్నా!" అన్నాడు మురళి.

"ఛ! ఛీ! నేనావిడ్ని అసలు చూడనే లేదు" అన్నాడు జయపాలు.

"నువ్వో పెద్ద ఋష్యశృంగుడివిలా, పోజులు పెట్టావ్. తెల్లటి జాంపండు కనపడితే ఎవరికి తినా లనిపించదూ?" అన్నాడు రామం.

"నిజమే!" అని ఒప్పుకున్నాడు జయపాలు. ఇంకో రోజు వచ్చి అన్నాడు రామం.

"ఇవ్వాళ రాజేశ్వరి సినిమాకు వచ్చింది" అని.

"రాజేశ్వరి ఏం చేసినా, నీకు విశేషం గానే ఉంటుంది. ఎందరు ఆడాళ్ళు సినిమాలకు రావటం లేదు. ఇందులో ఏముంది!" అన్నాడు జయపాలు.

ఫక్కుమని నవ్వాడు రామం.

"పిచ్చి నాగన్నా! ఒంటిగా వస్తే నే నెందుకు వింతగా చెబ్తానూ! జంటగా వచ్చింది జంటగా. ఏమో అనుకున్నాను కాని, రాజేశ్వరి కూడా గ్రంథసాంగురాలే నోయి! ఇంటి దగ్గర పరమ పతివ్రతలా పసుపు రాసుకుని పెద్ద బొట్టు పెట్టుకుంటుందా? నిన్న రాత్రి చూడాలి, దాని షోకు రెండు జడలూ, రింగులూ, అబ్బ! హాలంతా ఆమెనే చూశాం కానీ సినిమా చూడనే లేదనే, నా నమ్మకం!" అన్నాడు.

"పిచ్చిపిల్ల! ప్రక్కన ముసలి తాతయ్యలాంటి భర్త ఉండగా ఆ షోకు లెందుకో! ఆమెలో అరని అలంకార తృష్ణని సహించిన శంకరంగారు నిజంగా అభినందనీయులు కారంటావా!" అన్నాడు జయపాలు.

"నిజమే! వాళ్ళిద్దరూ తాతా, మనుమరాళ్ళవలె ఉన్నారు. కాని, భార్యాభర్తలవలె లేరు. శంకరంగారు నన్ను చూసి ఆనమాలు పట్టేరు. నవ్వి పలకరించేరు. ఆయనకి రాజేశ్వరిమీద గట్టి నమ్మకం ఉంది కాబోల్ను!" అన్నాడు రామం.

"అదే అయివుంటుంది!" అన్నాడు జయపాలు. జయపాలు నాలుగు రోజులు కాంపుకి వెళ్ళి వచ్చాడు. ఈసారి కాస్త రామం హుషారు తగ్గినట్లుగా కన్పించింది. జయపాలు ఏమీ పట్టించుకోలేదు. ఒక వారం, పది రోజులు ఏమీ జరగకుండానే జరిగిపోయాయ్.

ఆరోజు రామం సినిమాకి వెళ్ళిపోయేడు. జయపాలు ఒక్కడే రూంలో కూర్చుని చదువుకుంటున్నాడు. ఇంకా చీకటి పడలేదు. చల్లని గాలి వీస్తోంది. జయపాలు ఇంట్లో ఉన్నప్పుడల్లా పల్చని, తెల్లని, జరీ అంచువున్న లుంగీపంచెలు కట్టుకుంటాడు. మెట్లమీదనించి మట్టెల చప్పుడు వినిపించింది. ఈజీ ఛైర్ లో జారబడి కూర్చున్న జయపాల్, నిటారుగా కూర్చున్నాడు. రాజేశ్వరి వచ్చింది. జయపాల్ ని చూసి నవ్వుతూ:

"ఏం చేస్తున్నారు?" అని పరిచయం ఉన్న దానిలా పలకరించింది. జయపాల్ ఆమె ముఖంకేసి చూస్తూ ఊరుకున్నాడు.

"ఏం, అల్లా చూస్తున్నారు? నా ముఖం మీద ఏమన్నా బొమ్మలు ఆడుతున్నాయా?" అంది, ఆ పరిహాసానికి ప్రతి చెప్పకుండానే.

"అల్లా కూర్చోండి!" అన్నాడు అక్కడున్న పేము మోడామీద కూర్చుంది రాజేశ్వరి.

"శంకరంగారు ఇంట్లో లేరనుకుంటాను" అన్నాడు.

"లేరు. క్లబ్బుకి వెళ్ళారు. రోజూ వెళ్తారు. రాత్రి ఎనిమిదవుతుంది తిరిగి వచ్చేసరికి." అడక్కుండానే చెప్పింది రాజేశ్వరి.

"మీకు పిల్లలు లేరనుకుంటాను." అన్నాడు.

రాజేశ్వరి మాట్లాడలేదు. గదిలోకి పల్చని సంజ వెన్నెలతో కలిసిన చీకటి వచ్చింది. జయపాలు లేచి లైటు వేశాడు. హండ్రెడు వాట్లు బల్బుకాంతిలో ఆమె పాలరాతి విగ్రహంలా కదలకుండా కూర్చుంది. ఒక చేతికి రవ్వల గాజులజతా, ఒక చేతికి ఎర్రని గాజులూ ధరించింది. తెల్లని మెత్తని

సిల్కు చీర, అదే మెత్తని సిల్కు జాకెట్టూ, వదులుగా పిరుదులు దాటుతున్న జడలో అరవిరిసిన సన్నజాజుల మాలా, జయపాలుకి ఏదో ఏదో మత్తు కలిగించింది. అయినా నిగ్రహించుకుని,

"చూడండి రాజేశ్వరిగారూ! మిమ్మల్ని నమ్మిన, ఆ ముసలాయన్ని ఎందుకిలా వంచిస్తారు! అంత నిగ్రహం లేనివారు, ముసలివాళ్ళని డబ్బుకాశించి కట్టుకోవటం ఎందుకు? నేనేదో, ధర్మబోధ చేస్తున్నాననుకోకండి! నిజంగా వచ్చినప్పట్నించి చూస్తున్నాను. మీలాంటి సౌందర్యవతిని నేనెక్కడా చూశ్ళేదు. మీ సౌందర్యం పూజనీయంగా ఉంటుంది మీకుకనుక పెళ్ళి కాకుండావుంటే జాతి, మత, కుల, ధన వివక్ష లేకుండా నేను మిమ్మల్ని నాదాన్నిగా చేసుకునేవాడిని. కాని, మీరు ఇప్పుడు పరకీయమైపోయేరు. అంచేత నేను మిమ్మల్ని దేవీమూర్తిగా భావించుతున్నాను. దయవుంచి మీయందు నేను, శంకరంగారు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకండి!" అన్నాడు. రాజేశ్వరి కళ్ళు తడితో మిలమిల మెరిసిపోతూండగా, జయపాలు వైపు చూసింది.

"నన్ను చాలా అవమానించారు మీరు! నేను ఏదో ఉద్దేశం మనసులో పెట్టుకుని మీవద్దకు వచ్చాననుకున్నారు. అంత వివేకహీనురాల్ని కాను. రామంగారు ఎంతో సరదాగా పలకరించి కబుర్లు చెప్పేవారు. ఏమన్నా పుస్తకాలు చదువుకోవటానికి ఇచ్చేవారు. అంచేత పైకి వచ్చాను. మీరుకూడా స్నేహంగా పలకరిస్తారనుకున్నాను. ఇంతటి అభాండం నానెత్తిన పులుముతారను కోలేదు."

పెద్దగాలిలో కొట్టుకపోతూన్న రవరేకలా జలజల్లాడిపోతూ ఏడ్చేసింది. జయపాలు నిర్ఘాంతపోయేడు. తను ఏదో నీతిబోధ చేద్దామనుకున్నాడు. అయినా ఆమె మనసు ఎల్లాంటిదో తెలియకుండా ఆమెని అల్లా అనటానికి తనకేమి హక్కు వుంది? తను ఆమెకి ఏమవుతాడు? అన్నా! తండ్రా! ఏమీకాడే! అయినా, ఆమె, మహా మంచి ఇల్లాలుగా, పేరు పొందాలని తనకెందుకో తాపత్రయం?

"క్షమించండి!" జయపాలు దీనమైన



కరుణస్వరానికి, రాజేశ్వరి విచలితయై పోయింది.

"ఇంకెప్పుడూ మిమ్మల్ని ఏమీ అనను. నాది చాలా పొరపాటు అయిపోయింది! కంటికి కనిపించనిదానిలోకూడా సత్యపదార్థం నిక్షిప్తంగా ఉంటుందని నాకు తెలీదు" బాధగా అన్నాడు. రాజేశ్వరి మాట్లాడలేదు. బయట వరండా అంతా చీకటిమయంగా ఉంది. సన్నటి గాలి పెనుగాలిగా మారింది. హోరుగాలితో పాటు సన్నసన్నటి జల్లుకూడా మొదలయింది. జయపాలు లేచి షర్టు వేసుకున్నాడు. చేతిలో బ్యాటరీ లైటు పుచ్చుకుని, హోటలుకు వెళ్ళటానికి లేచి బయటకు వచ్చేడు. రాజేశ్వరికూడా, లేచి బయటకు వచ్చింది. రూంకు తాళంవేసి తాళంచెవి, "కిటికీ" లోపలపెట్టి మెట్లమీదకు వచ్చాడు. వాన

జోరు ఎక్కువయింది. వెనకాల రాజేశ్వరి నించుని వుంది. వాన ఎక్కువవకుండా హోటలుకు పోయి, "వాలాయి" తీర్చుకు వద్దామని, జయపాలు వుద్దేశం. వాన ఎక్కువయి పోయింది. ఇక ఆ రోజుకి భోజనం నాస్తి అనుకున్నాడు. వెనుతిరిగి మళ్ళీ తాళంతీసి రూంలో కూర్చుండి పోయాడు. రాజేశ్వరి తడుస్తోనే క్రిందికిదిగి వెళ్ళి పోయింది. పదినిముషాలలో ఫ్లాస్కు ఆకు పొట్లాంతో, పైకి వచ్చింది. తడిసిన బట్టలు ఆమె విప్పనేలేదు! జుత్తంతా తడిసి నుదుటికి అంటుకపోయి వుంది.

"అరరే! మీకేమన్నా పిచ్చా! ఇప్పు డెందుకు ఇవన్నీ?" అని గాభరాగా అన్నాడు జయపాలు. ఆమెని అలాని మాటలు అని, ఆమె స్త్రీత్వాన్నే అవమానపరిచాడు! అయినా, ఇప్పుడు ఆమె తన క్షుధార్తిని తీర్చటానికి తడిసిపోయి వచ్చింది.

"తీసుకోండి!" కిటికీ రెక్కని ఆనుకుని ఒంపుగా నిల్చుని, కిటికీలోంచి ఎలక్ట్రిక్ లైటు కాంతి పడేచోట తెగి జలతారు దారాల్లా మెరుస్తోన్న వర్షపుచినుకుల్ని చూస్తో అంది ఆమె.

"వాన తగాక నేను భోజనానికి వెళ్తాను కదా! ఇంతలో ఎందుకు మళ్ళీ?" అన్నాడు మొహమాటపడుతూ జయపాలు.

"ఇవ్వాళ ఈ వర్షం తగదు. బయరు హోటలుకు పోవటానికి బద్ధకిస్తారు. నాకు తెలుసు!" ఆమె అంది. జయపాలు ఏమీ అనలేదు. ఫ్లాస్కులో వున్న బోర్నవిటా గ్లాసులోనికి వొంపాడు. ఆకులోవున్న పాతీ కూరని ఆప్యాయంగా తినాడు. వేడి వేడి బోర్నవిటా కడుపులోనికి జారేసరికి అతనికి ఒక్కసారిగా ఆమె తడి బట్టలతో ఉండిపోయిన విషయం గుర్తుకు వచ్చింది.

"మీరు బట్టలు మార్చేరు కాదు! జలుబు చేస్తుంది. ముందీ టవలుతో తుడుచుకుని అద్దుకోండి!" అంటూ టవలు అందించాడు. రాజేశ్వరి మారుమాట్లాడకుండా జుత్తు విప్పుకుని, జాజుల మాలని కిటికీలో పెట్టి టవలుతో జుత్తుని అద్దుకొంటూ నిల్చుండిపోయింది.

"బట్టలు మార్చుకోరా? జలుబుచేస్తుంది" అన్నాడు.

"నాకు తడి బట్టలతో ఉండిపోవడం చాలా ఇష్టం!" అంది.

"జలుబు చెయ్యదూ?" అన్నాడు.

"చేస్తేనేం!" తిక్కగా అంది.

"ఉష్ణం రాదూ?" ఆదుర్దాగా అన్నాడు.

"వస్తేనేం!" రాజేశ్వరి నవ్వింది. జయపాలుకి కోపం వచ్చింది. ఈసారి "ఏమిటా అనవసరం మాటలు! రోగాలు వస్తే ఎల్లా భరిస్తారు?" అన్నాడు.

"అదే పదా నాకు! నేను ఆరోగ్యంగా ఉండి ఎవర్ని ఉద్ధరించాలి! నేను ఎవరికి ఉపయోగపడుతాను?" అంది. నిర్లిప్తత ధ్వనించింది.

"అల్లాట మాటలు అనకండి! నాకు చాలా కష్టంగా వుంది." అన్నాడుఆవేదనగా.

"అంత కష్టంగా ఉంటే పెళ్ళాడకూడదా! నిజానికి శంకరంగారు నన్ను ఒక అందమైన బొమ్మని కొనుక్కున్నట్లు కొనుక్కున్నారుకాని, ఇంతవరకూ,ఆయన నన్ను...." రాజేశ్వరి కేసి ఆశ్చర్యంగా చూశాడు జయపాలు.

"ఎందుకలా విస్తుబోతారు? నేను ఇందాక మిమ్మల్ని ఆకర్షించుకోవాలనే వచ్చేను! నా ప్రయత్నం, మీరు గ్రహించినట్లు నిజమే! కాని, మీరు అల్లా నన్ను తూలనాడేసరికి నాకు ఏడుపు వచ్చేసింది! నిజంగా నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను. ఇది నా తప్పు కాదు. ఆ శంకరంగారిది! ఇంట్లో వంటింట్లో ఉన్న నాలాంటి భార్యను పెట్టుకుని పైన మీలాంటి వంటరి యువకులకు తావు ఇవ్వటం ఆయన తప్పు కాదా? నేను ఆయన్ని వంచించా నంటారు మీరు! వంచనకోసం ఆయనా తపించిపోతున్నారల్లే ఉంది. నేనేం చేయను?"

వాన వెలిసింది. మబ్బులు చల్లని గాలికి గబగబా జరిగిపోతున్నాయి. నక్షత్రాలు ముఖాల్ని వెలిగించుకుని, ఆకాశరంగాన్ని మిణుకూ మిణుకూ ప్రత్యక్షమవుతున్నాయి. రాజేశ్వరి కేసి చూశాడు జయపాలు. ఆమె శరీరం అంతా వింత కాంతితో మెరిసిపోతోంది. ఎంతటి సౌందర్యం! తడిసిన వస్త్రాలలో అరవిరిసిన తెల్ల గులాబీలా వుంది ఆమె! ఆమెని దగ్గరగా తీసుకొని ఆ తడిసిన, జాజుల పరిమళంతో వున్న జుత్తుతో తన ముఖం అంతా కప్పుకుంటే?

జయపాలు మనఃఫలకంమీద, తెల్లని సిల్కు లాల్చీ, గ్లాస్కో పంచె కట్టుతో చేతిలో దంతపు చేతి కర్ర వూతతో నెమ్మదిగా వంగి నడుచుకొంటూ వస్తోన్న శంకరంగారు నిలుచున్నాడు.

"ఇది సినిమా కాదు. ఆదర్శాలు వల్లె వేయటానికి. చేతికి చిక్కిన సౌందర్యం, ఎవరు ఒదులుకుంటారు? శంకరంగారు ఏమాశించి, ఈ 'జీవవాహిని'ని తన దానిగా చేసుకున్నారు?" తర్కం బయలుదేరింది అంతరంగంలో జయపాలుకి! రాజేశ్వరి, జయపాలు వైపు చూసింది, ఒక్కసారి నవ్వింది.

"మీ భార్య ఎవరో కాని, చాలా అదృష్టవంతురాలు! మీలాంటి నిగ్రహవంతులు అందరూ అయితే, దేశంలో నైతిక పతనానికి ఆస్కారమే ఉండదు." గబగబా క్రిందికి దిగి వెళ్ళిపోయింది రాజేశ్వరి.

మర్నాడు రామం వచ్చేడు. కిటికీలో జాజుల మాలని, ఫ్లాస్కునీ చూశాడు. హుషారుగా ఈలవేసి,"అదృష్టవంతుడివిరా! నీ రొట్టె విరిగి నేతిలో పడింది. విష్ యూ గుడ్‌లక్!" అన్నాడు.

"ఛ ఛ! అల్లాంటిదేం...."ఇంకా జయపాలు వాక్యం పూర్తిచెయ్యకుండానే

"గోరొంక గూటికే చేరావు చిలకా! భయమెందుకే నీకు బంగారు మొలకా!" అంటూ పాడటం మొదలు పెట్టాడు రామం.

జయపాలు కోపంగా క్రిందికి దిగిపోయాడు.

"కోపాలలో ఏదో కొత్తర్థముందీ!" అంటూ ఇంకో వాక్యం ఎత్తుకున్నాడు. జయపాలు తిరిగి చూడకుండా, బజారుకు పోయాడు

ఒకరోజు జయపాలు ఏదో చదువుకుంటూ ఉండగా, రామంవచ్చి,

"ఛీ ఛీ! రాజేశ్వరి మరీ దిగజారి పోయింది!" అన్నాడు. జయపాలుకి మెరుపు కొట్టినట్లు అయింది.

"పోనీ, నీలాంటివాడితో అయితే కాస్త క్లాస్‌గా ఉంటుంది వ్యవహారం. కొత్తుగా, ఆ కిళ్ళీకొట్టు వీర్రాజుతో మొదలుపెట్టోంది.. వాడితో పెరటి గుమ్మం దగ్గ నించుని మాట్లాడుతోంటే కళ్ళారా చూశాను. ఏం చెప్పను?" అన్నాడు.

"పాపం! శంకరంగారు!" అన్నాడు జయపాలు.

"పాపం, పాపం అంటూ ఆ ముసలాడిని గురించి జాలిపడతావేంటోయ్! చూస్తూ చూస్తూ బంగారు బొమ్మలాంటి అమాయకురాలి జీవితం నేలపాల్జేసినందుకు, నీకు ఆయనమీద కోపం రావటం లేదూ? నీకు రాజేశ్వరిమీద జాలిగాని, జుగుప్సగాని ఎందుకు కలగటంలేదూ?" అన్నాడు రామం.

"నీకు తెలియదు రామం! రాజేశ్వరి పాడయిపోతూన్నందుకు నాకు సానుభూతి వుంది. కాని ఆమె అల్లా పాడైపోతేతప్ప ఆమె తృష్ణ తీరదు కనుక ఆమెకి వేరే గత్యంతరం లేదు. కాని, ఎందుకని ఈ వయస్సులో రాజేశ్వరిలాంటి సుందరిని భార్యగా తెచ్చుకుని, లేనిపోని అసహనాన్ని కలిగించుకుని, మనోవ్యథల పాలవ్వాలి శంకరంగారు? అంచేత ఆయన చేతకాని లాలసత్వానికి నాకు జాలి కలుగుతూంది!" అన్నాడు జయపాలు. రామం అర్థంకాని వాడిలా ముఖం పెట్టాడు!

ఒక రోజు రాత్రి జయపాలు వద్దకి వచ్చింది రాజేశ్వరి.

"రామంగారు రాత్రి ళ్లు ఉండరా?" అంది.

"ఉండడు" అన్నాడు.

"ఎక్కడికి వెళతారో!" ఆలోచనగా అంది.

"నాకేం తెలుసు? నేను ఎప్పుడ్ణి ఏమీ అడగను" అన్నాడు జయపాలు.

"కొత్తుగా పాడయిపోతున్నాడు. భార్య, ఇద్దరు బిడ్డలూ వున్నారట! వాళ్ళకి కానీ అయినా పంపరట! ఆమె అల్లా పుట్టినింట్లో పడి వుంటుందట! ఈయన స్వేచ్ఛకి ఆటంకం అని. వాళ్ళకి ఇల్లు దొరకటంలేదని ఉత్తరాలు వ్రాస్తోవుంటాడట! ఇక్కడ ఈ దొరగారు అసలని ఆట లేదు. మీరు కాస్త మీ మిత్రుడ్ని మందలించకూడదూ!" అంది.

"నా కనవసరం! వాడి ఆంతరంగిక విషయాలు అవి. వాటి జోలికి నేను పోను" అన్నాడు.

"అబ్బ పాపం! నా ఆంతరంగిక విషయాలు మీ కెందుకు! ఆవేళ అల్లా జాడించి పారేశారు!" అంది.

"ఇంకా జ్ఞాపకం వున్నాయాఆమాటలు?" అన్నాడు జయపాలు.

"నేను బతికున్నన్నాళ్ళూ జ్ఞాపకం ఉంటాయి ఆనాడు మీ రన్నమాటలు! ఒక పని మంచికానీ, చెడుకానీ, పొగడ్తకానీ,



పోటుమాట కానీ, చేసి పడటంలో హాయి ఉంది. చేయక పడటంలో వేదనవుంది. మీ రన్నమాటలు అన్నారు. అప్పటిదాకా నాలో అల్లాంటి తలంపులే ఉండేవి కాదు! మీ మాటలు నాలో నిద్రాణమైవున్న కోర్కెలని మండింప చేశాయి! అవి ఆరని అగ్ని మంటలై జాజ్వల్యంగా వెలుగుతున్నాయి! మీరు ముట్టించిన అగ్నిని, మీరు చల్లార్పటానికి ఎందుకు ఇలా ఆలస్యం చేస్తారు! నేనంటే మీకింత తూష్ణింభావం ఎందుకు?" రాజేశ్వరి కళ్ళు - చెంపకు చారెడేసి కళ్ళు ధగధగా మెరిసిపోయాయి! ఆమె ఒక వింతకాంతితో వెలిగిపోతూంది! జయపాలు, చప్పున రెండు చేతులూ జోడించాడు!

"నా కెప్పుడూ నువ్వు ఆరాధనీయవు. రాజేశ్వరీ! నీ గురించి నేను ఎప్పుడూ తేలిగ్గా ఆలోచించలేను. ఇందుకని నేను క్షంతవ్యుణ్ణి!" అన్నాడు జయపాలు.

"జీవితం చాలా చిత్రమైనది, అయ్యా! మీరు క్షంతవ్యులు కారు. మీరు నా పట చేసిన అపచారం ఎన్నటికీ క్షంతవ్యం కాదు. మీకే కొన్ని రోజులకి తెలుస్తుంది." విస విసా మేడ దిగి వెళ్ళిపోయింది.

ఒకరోజు రామం అన్నాడు.

"ఈ రాజేశ్వరి ఎవరితోనన్నా లేచిపోతే బాగుండు ననిపిస్తోంది."

"నీ కేమిటి మధ్యన?" విసుగ్గా అన్నాడు జయపాలు.

"నా కెందుకు అంటావా? నాకు కాక మ రెవ్వరికి కావాలి ఆమె గోల! ఏదో ముసలాడిని చూసి పెద్దవాళ్ళు కట్నాలు ఇచ్చుకోలేక పెళ్ళి చేశా రనుకో! అయితే మటుకు ఆమెకు మతి ఉండక్కర్లేదా? తనంటే కాస్త దయ చూపించేవాళ్ళు దొరగానే వాళ్ళని తనవాళ్ళుగా చేసుకొని లేచిపోతే సరిపోలా? ఆ ముసలాడి ప్రాణానికి ఉసూరుమంటా ఇంట పడి ఎవడు ఏడ్వమన్నాడు? ఇప్పుడు మటుకు లోకం ఈవిడకి "సతీ సుమతి" అని బిరుదు ఇస్తుందా? తప్పుడు పనులు చేసినా, చేయకపోయినా, మూడో పెళ్ళి పెళ్లాం అంటే, అందరికి వాడ వదినగానే లోకువగా కనపడుతుంది. ఇంక దేనికోసం ఈమె పతివ్రతాతనం చాటుకోవాలి? ఈమెని ఎవరు మెచ్చుతారు?" తీవ్రంగా అన్నాడు రామం.

"నీ ధోరణి బాగానే వుంది. ఆమె వింటే ఏమనుకుంటుంది?" అన్నాడు జయపాలు.

"ఏమీ అనుకోదు. ఒక్కరైనా తన్ను అర్థంచేసుకున్నా రనుకుని, సంతోషించుతుంది" అన్నాడు రామం.

జయపాలు, వారం రోజులుగా ఆలోచించాడు. రామం చేసిన సూచనలు అతనికి అంతరంగంలో బాగా నచ్చాయి. ఒకరోజు రాజేశ్వరి నూతిదగ్గర పళ్ళేలు కడుగుతూ కన్పించింది అనుకోకుండానే.

"ఒకసారి పైకి రండి!" అని పిలిచాడు. రాజేశ్వరి కళ్లు విప్పుకుని, వెర్రిదానిలా చూసింది. జయపాలు ఎంతో ఉత్సాహంగా అన్నాడు,

దీపావళి శుభాకాంక్షలతో

బ్రైట్ కెమికల్స్ & ఫార్మస్యూటికల్స్

1-11-239, బేగంపేట : హైదరాబాద్-16

టెలిఫోన్ : 73674

Bright Chemicals & Pharmaceuticals

1-11-239, Begum Pet : : HYDERABAD-16

PHONE : 73674

"తప్పక రండి." అంటూ, వేన్ తల బాత్ రూంలోంచి అంగవస్త్రం చుట్టుకొని వస్తూన్న శంకరాన్ని చూసి ఉలిక్కిపడ్డాడు. శంకరం ఒక్కసారి పైకి చూసి, మళ్ళీ తల వంచుకుని లోపలికి వెళ్ళిపోయాడు. ఆ సాయంత్రం రాజేశ్వరి రాదనుకున్నానే రూంలో ఉండిపోయేడు జయపాలు! శంకరంగారు క్లబ్బుకి వెళ్ళిపోగానే రాజేశ్వరి వచ్చింది. ఏమీ సింగారించుకోలేదు. చింపిరి తలతో వచ్చింది.

"ఎందుకు పిలిచారు!" అంది. కళ్ళు ఎర్రగా వరిసిపోయి, ఏడ్చినట్లు వున్నాయి.

"నేను ఒక నిర్ణయం చేసుకున్నాను. రాజేశ్వరీ! నిజంగా చెబుతున్నాను. నిన్ను చూడకుండా నేను ఉండలేను! నీవు నాతో వచ్చెయ్యి రాజేశ్వరీ! ట్రాన్స్ఫర్ అయిపోయింది నాకు! రేపు సాయంకాలం వెళ్ళిపోతున్నాను. నీవు సిద్ధంగా వుండు రాజేశ్వరీ!" అన్నాడు జయపాలు. అన్నిమాటలు చెప్పినా జయపాలు గంభీరంగానే నిలుచున్నాడు. దగ్గరికి వచ్చి నను గుండెలకు హత్తుకోవాలనిపించింది రాజేశ్వరికి!

"అందుకేనా పిలిచారు?" అంది. ఆమె గొంతులో, నిర్వేదం ధ్వనించింది. ఏ భావమూ లేని అభావురాలు అయింది ఆ సౌందర్య మూర్తి!


"ఈ మాటకోసం మీరు నన్ను ప్రొద్దుట పిలిచారా?" మళ్ళీ అంది వ్యధ నిండిన గొంతుతో.

"అవును. నిజంగా నిన్ను నేను ఆరాధిస్తున్నాను" అన్నాడు జయపాలు.

"శంకరంగారూ నన్ను ఆరాధించేరు. మీరూ ఆరాధిస్తున్నా నంటున్నారు!" విచారంగా నవ్వింది. ఆమె వెళ్ళిపోవడానికి వెనుదిరిగి పోతూండగా—

"తప్పక వస్తావు కదూ!" అన్నాడు జయపాలు.

నీళ్ళు నిండిన కళ్ళతో అతని వైపు చూసి తలూపింది వస్తానన్నట్లు రాజేశ్వరి. తెల్లవారిలేస్తూనే రామం ఈ వార్త చెప్పాడు.




జయపాలుకి ఏమీ తోచలేదు రామంతో ఆమెని గురించి చర్చించడం ఇష్టంలేదు. ఏదో అనవసరంమాటలు అంటాడు ఆమెని. ఆ నిందా వాక్యాలు సహించగల పరిస్థితిని అతను మానసికంగా కోల్పోయాడు. రోజంతా రాజేశ్వరి రూపం మనసులో నిండి వుండగానే తన సామాన్లు అన్నీ సర్దుకున్నాడు. శంకరంగారికి అద్దె చెల్లించాడు. శంకరంగారయినా ఇంట్లో ఏమీ జరగని వాడల్లేనే, నిబ్బరంగా ఉండటం చూసి ఆశ్చర్యపోయేడు. మళ్ళీ,

"పాపం, ఏం చేస్తాడు! హెల్ప్ లెస్ ఫెలో!" అనుకున్నాడు జయపాలు.

సాయంకాలం సామాన్లు అన్నీ కట్టేసి, రిక్షా ఎక్కుతూండగా రామం వచ్చాడు. అరటావు కాగితం చిన్న మడతలుగా పెట్టి చిన్నబుచ్చుకున్న ముఖంతో అన్నాడు:

"నన్ను క్షమించు బ్రదర్! తెలిసీ తెలియకా నిన్ను చాలా వ్యధపెట్టి వుంటాను!"

జయపాలుకి నవ్వు వచ్చింది, రామం అమాయకత్వానికి.

"అంత క్షంతవ్యంకాని నేరం నీవేమి చేశావు రామం!" అన్నాడు జయపాలు.

"స్టేషనుకు చేరాక ఆ కాగితం చదువు! మేము, నీదృష్టిలో క్షంతవ్యులము అవుతామో, కామో, నీ హృదయ వైశాల్యాన్ని బట్టి వుంటుంది!" అన్నాడు రామం.

రిక్షాలో కూర్చోగానే ఆ కాగితాన్ని విప్పి చదవటం మొదలెట్టాడు.

"జయపాల్! కూటికోసం కోటి విద్యలు అని పెద్దల సూక్తి ఒకటున్నది! వరకట్న పిశాచి కరాళహస్తాల్లో కన్యలు నలిగిపోతున్న ఈ రోజుల్లో కోటి విద్యలూ పెళ్ళికొరకే! అని అన్వయించుకో వలసిన పరిస్థితి వచ్చింది! శంకరంగారు మా మేనత్త భర్త. చిన్నప్పుడు మా రాజీని ఎత్తుకుని "చంద్రబింబంలాఉన్నావు. నీకునాకంటే మంచి మొగుడెక్కడ వస్తాడే! అంటూ ముద్దులాడేవాడు. ఆయన గడ్డం, మొలిచీ మొలవని మీసాలు గుచ్చుకోగా "ఛీ, ఫో" అంటూ గింజుకుని క్రిందికి జారిపోయేది మా రాజీ! మా రాజీ ఎవరో కాదు - నీ హృదయాన్ని దొంగిలించిన రాజేశ్వరే! ఆరుగురు అక్కచెల్లెళ్ళల్లో ఆఖరుది మా రాజీ! అయిదుగురు అన్న తమ్ముల్లో ఆఖరువాణ్ణి నేను! సహజంగా చిన్నన్నకి చిన్న చెల్లికి అనురాగం

TELEPHONE NO : 566

# MARUTHI BOOK DEPOT

## GUNTUR-1.

**Ready for sale B. A., B. Sc., B. Com; Text Books and Guides**

### B. A. & B. Com., Text Books

| | |
|---|---|
| Money Banking and International Trade | 10 00 |
| ,, and public Finance by Sanyasaiah and Ranganathachari | 12 00 |
| Business Organisation by Sanyasaiah and Narasimha Murthy | 9 00 |
| Political Science by Sankarapillai | 9 00 |
| Advanced Economic Theory by A. V. Ranganathachary | 10 00 |

### Guides for B. A. & B. Com (Qs. & Ans.)

| | |
|---|---|
| Business Organisation by Parabrahmam | 5 00 |
| Statistics by Rama Rao & others | 4 00 |
| Industrial Development of India by A. V. Ranganathachari | 3 50 |
| Industry & Trade by Chari & Chari | 3 50 |
| General Economics by Parabrahmam & Venkateswarlu | 5 00 |
| Economic Problems of India by Ranganathachari & Suryanarayana Murthy | 5 50 |
| Company Law (Revised) by Seshavatharam | 3 00 |
| Industrial Economics by Rangathachari & A. V. Suryanarayana Murthy | 5 00 |
| Mercantile Law | 4 50 |
| Modern Europe by Vittal Rao & Ramamohana Rao | 4 50 |
| B. A. Indian History Part I, II, III by Vittal Rao | 10 00 |
| Public Administration by Vittal Rao | 5 00 |

### B. Sc., Text Books - Botany

| | |
|---|---|
| A Text book of Algae by V. Venkateswarlu, M.A., | 6 00 |
| ,, Fungi ,, ,, | 6 00 |
| ,, Bryophyta ,, ,, | 6 00 |
| ,, Pteridophyta ,, ,, | 6 00 |
| ,, Gymnosperms ,, ,, | 5 00 |
| ,, Morphology ,, ,, | 6 00 |
| A Text book of Plant Physiology by J. L. Kanta Rao | 6 00 |
| Taxonomy by S. N. Ramaswamy | 6 00 |

Guides by eminent authors are also available

### B. Sc., Zoology Qs. & Ans.

| | |
|---|---|
| Invertebrata by B. Narayana Rao | 7 50 |
| Chordata by B. Narayana Rao | 7 50 |
| General Principles and Chick embryology by Anjaneyulu and Prasada Rao | 5 00 |

### B. Sc., Chemistry Qs. and Ans.

| | |
|---|---|
| Inorganic Chemistry by Pasada Rao & Rajeswararao | 4 25 |
| Organic Chemistry by Ranga Rao | 3 00 |
| Physical Chemistry by Prasada Rao and Rajeswararao | 3 00 |

### B. Sc., Physics Guides

| | |
|---|---|
| Electricity and Magnetism (Qs. and Ans) Ganeswara Rao | 4 00 |
| Properties of Matter (Qs. and Ans) Ramakrishna Sastry | 3 00 |
| Sound (Qs. and Ans) ,, | 2 50 |
| Light ,, ,, | 3 00 |
| Heat ,, by Chalapathi Rao and Sastry | 3 50 |

### P. P. C. Text Books

| | |
|---|---|
| Zoology Text Book by S. E. Prasada Rao and others | 7 00 |
| Botany Text Book by V. Venkateswarlu | 7 00 |

### P U C Questions and Answers

| | |
|---|---|
| Indian History by S. Sundaram | 3 00 |
| Economics by A. V. Ranganathachari | 1 75 |
| Civics by Anjaneyulu | 2 75 |
| Book Keeping of General Commercial Knowledge by B. Govindarao | 3 00 |
| Physics by S. Ekambareswara Rao | 3 00 |
| Mathematics by B. Devadas | 4 50 |
| Chemistry by S. Sivaprasada Rao | 3 00 |
| Botany by P. V. Krishna Swamy | 2 50 |
| Zoology by B. Narayana Rao | 3 00 |

హెచ్చు మోతాదులో వుంటుంది. ఎటీ
పెళ్ళికి మేమిచ్చుకోగలకానుక దాని స ౌజ
సౌందర్యమే


నిన్ను చూడగానే నాకు ముచ్చటేసి ది.
నీకు మా రాజేశ్వరికి ఈడూ జ మా
బాగుంది. ఇదరూ ఒకచోట ఉంటే తీ.
మన్మధుల్లా వుంటారు అనిపించిoది. ుదు
నాలుగు వందల రూపాయల జీతం చ్చే
ఉద్యోగం వుంది. నీ స్టేటస్‌కి, పది ను
వేల రూపాయల కట్నం వస్తుంది మీ
నాన్నగారి దగ్గరికి వెళితే మాకు ౯ ాశ
ఎదురయింది. నువ్వు నచ్చావు. నీ స్టే ాస్
నచ్చింది. కాని మా కా తాహతు లేదు. ల్లా
మే మిద్దరం బాధపడుతూంటే, శంకర ారు
మా కో సలహా ఇచ్చేరు. సహజంగా యవ
తులకి 'సింపతీ' ఉత్పన్నమైతే దాని సం
ఎంతటి తెగింపయినా చేస్తారు అని

అన్నారు శంకరంగారు. ఆ ్ న
వేసిన ప్లాను ప్రకారం, నీవు వాళ్ళఇ ిలో
అద్దెకు వచ్చిన మర్నాడే మా అ య్య
మావూరు వెళ్ళిపోయింది. రాజేశ్వరిని తీసు
కొచ్చాం! ఆయన మూడో పెళ్ళి భార్య ంద.
నీ సానుభూతిని సంపాదించుకునేట్లు కాం
జయా! మేము ఈ నాటకం ఆడి న్న
మోసం చేశాము! కాని ఈ మో సం
క్రింద ఒక తీయని కన్నెమనసు ి ంవర
పాటుని నీవు గ్రహించుకో గలుగు వా?
ఇది అంత క్షంతవ్యం కాని నేరమా! నేను
నీతో, రాజేశ్వరిని గూర్చి చాలా ె న్‌గా
మాట్లాడేవాడిని! ఒకళ్ళు ద్వేషిస్తో ట్లు
కనపడితే అనుకోకుండానే ఆ ౖ క్తిని
మనం ఆరాధిస్తాం. నేను రా ( ళ్ళ
రాకుండా వుండేవాడిని! కా ని, ు వు
అనుకున్నట్లు అల్లరిగా ప్రవ ర్తిం చే
వాడిని కాదు. ఇంకో పే ు లో
నా భార్యా. పిల్లలూ వున్నారు. అక డికి
వెళ్ళిపోయేవాడిని. నీకు ఇదంతా వి తగా
కన్పించుతోందా? ఈ నాటకం ఆడ ాసికి
రాజేశ్వరి ఎంత భయపడిందో నీకు లేదు.
ప్రతి క్షణం భయంతో కుమిలి, మిలి
ఏడ్చేది. జయా! మా నేరం క్షం వ్యం
కాదంటావా? నీ క్షమా భిక్షకు వేచి
వున్నాం—

నీ

రామం




"ఒక్కసారి వెనక్కి తిప్పి ఇంటికి పోనీయి!" అన్నాడు జయపాలు రిక్షావాణ్ణి.

"బండికి ు యిమయిపోనాది బాబూ!" అన్నాడు రిక్షా డు.

"ఇవ్వాళ కాకపోతే రేపు వెళతాలే ముందు ఇంటికి పోనివ్వు!" అన్నాడు జయపాలు.

తిరిగి రిక్షా ఇంటికేసి రావటం చూసిన శంకరంగారు ఆనందంతో....

"రాజీ!" అంటూ గట్టిగా కేకపెట్టారు.

★★★